మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 136 ‖ వెల (Price) రూ.6.50

శుక్రవారం FRIDAY 10.11.2023

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD NAMASTE TELANGANA

**• కామారెడ్డి నేలతో పుట్టుకనుంచీ అనుబంధం**

“ కామారెడ్డి గడ్డతో నాకు పుట్టుక నుంచే అనుబంధం ఉన్నది. ఇప్పుడున్న కోనాపూర్ గ్రామాన్ని గతంలో పోసాన్‌పల్లి అని పిలిచేవాళ్లు. అది మా అమ్మమ్మ ఊరు. ఆరుగొండలో మేనమామలు ఉండేవాళ్లు. నా చిన్నతనంలో అమ్మ, అమ్మమ్మతో కలిసి కామారెడ్డికి వస్తే రైలుకట్ట పక్కనున్న బాదల్ సింగ్ మార్వాడీ ఇంట్లో ఉండేవాళ్లం. ఆయన చాలా పెద్ద మనిషి. ఆరుగొండకు చెందిన నిమ్మల జివ్వారెడ్డి ఇంట్లో కూడా ఉండేవాళ్లం. కామారెడ్డితో అంతకు మించిన అనుబంధం తెలంగాణ ఉద్యమ సమయంలో ఉన్నది. ఈ మండలానికి నేనే బ్రిగేడియర్‌గా పనిచేసిన.

**• కదంతొక్కిన కామారెడ్డి**



**ఆప్యాయతకు కులంలేదు.. మతంలేదు.. వయసులేదు**







MOOD OF THE STATE







**• కొత్త బీడీ కార్మికులకూ పెన్షన్**

“ నేను దుబ్బాకలో చదువుతున్నప్పుడు పక్కనే పద్మశాలీల కుటుంబం ఉండేది. వాళ్లు చేనేత పనితోపాటు బీడీలు చుట్టేవాళ్లు. అయినా పొట్టకూటికి సరిపోయేది కాదు. వాళ్ల పరిస్థితి తెలుసుకాబట్టే మానవీయ దృక్పథంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి బీడీ కార్మికురాలికి పెన్షన్ ఇస్తున్నాం. 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నరు. కానీ ఇక్కడ తప్ప ఎక్కడా పెన్షన్ ఇవ్వడం లేదు. కొందరికి ఇచ్చి కొందరికి ఇవ్వకపోతే ఆ పథకానికి అర్థమే లేదు. 2014 తర్వాత కొత్తగా చేరిన కార్మికులు లక్ష మంది దాకా ఉంటరు. వారందరికీ పెన్షన్ మంజూరు చేస్తాం.

**• ఎవరిని ఏం చేయాలో మీకు తెలుసు!**

తెలంగాణ తెచ్చిన నేను ఒకవైపు.. వచ్చిన తెలంగాణను విచ్చినం చేసేందుకు వస్తున్న రేవంత్ ఒకవైపు... ఎవరిని ఏం చేయాలో మీకు తెలుసు.. వచ్చిన తెలంగాణను కూడా బతకనియ్యొద్దని, పచ్చగా ఉంటే ముందల పడనియ్యొద్దని, రాష్ట్రంలో రాజకీయ అస్థిరత తేవాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నం చేసిండ్రు. అప్పుడు ఎవడైతే ఎమ్మెల్యేలను కొనడానికి వచ్చి రూ.50 లక్షలతో పట్టుబడ్డడో.. ఇప్పుడు ఆ మహాత్ముడే కామారెడ్డిలో నాపై పోటీకి వస్తడట. మీరే ఆలోచించండి.. ఎవరికి ఏం బుద్ధి చెప్పాల్నో మీరే నిర్ణయించండి. ”

– ముఖ్యమంత్రి కేసీఆర్

# నేను వస్తున్నా.. అభివృద్ధి తెస్తున్నా..

కేసీఆర్ ఒక్కడే రాడు.. ఆయన వెంట చాలా వస్తయ్.. ఇది నా మాట

కామారెడ్డికీ నాకూ పుట్టుకనుంచీ బంధం.. మా అమ్మ పుట్టిందిక్కడే

కామారెడ్డి నియోజకవర్గాన్ని బంగారు తునకలా చేసి చూపిస్తా..

2014 తర్వాత నమోదైన లక్షమంది బీడీ కార్మికులకూ పెన్షన్

వచ్చిన తెలంగాణను విచ్చిన్నం చేయాలని చూస్తున్నరు.. జాగ్రత్త!

రాజకీయ అస్థిరత కోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనజూసింద్రు

50 లక్షలతో పట్టుబడ్డోడు నాపై పోటీ అట.. మీరే నిర్ణయించండి

కామారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

› 5